# అనుకున్నదొకటి.......

చెన్ను సుశీలారామం



"శారదా...శారదా..."

"ఆ...వస్తున్నానండీ..."నేప్‌కిన్‌తో, చేతులు తుడుచుకుంటూ హడావుడిగా, బెడ్‌రూంలోకొచ్చింది శారద.

"నాకు ఆఫీసుకు టైమైపోతోంది. నా టై కనిపించడం లేదు. ఇంకా నా పెన్ను, కళ్ళజోడు ఎక్కడ?"

"అవన్నీ ఇందాకే ఈ టేబుల్ మీద పెట్టే వెళ్లానుగదండీ!"

"ఐతే అవన్నీ కాకెత్తుపోయిందంటావా? చూడు...నువ్వే చూడు ఈ టేబుల్ మీద ఏం వున్నావో..."

"అదే నాకూ అర్థం కావడం లేదండీ...ఇందాక పెట్టినవి, ఇంతలోకే ఏమైపోయినట్లు?" అయోమయంగా అంది శారద.

ఇంతలోకి శారద అత్తగారు సరస్వతమ్మ అక్కడకొచ్చింది. "ఏమిటర్రా... ఏంటి హడావుడి పడుతున్నారు?"

"చూడమ్మా...నా టై..పెన్ను, కళ్లజోడు ఈ టేబుల్ మీద పెట్టానంటుంది శారద. ఇప్పుడవి కనిపించడం లేదు...రాత్రాను ఈవిడ గారికి మతిమరుపు ఎక్కువైపోతోంది..."తల్లికి ఫిర్యాదు చేశాడు శేషుబాబు.

"నిజంగానే అవి ఇక్కడ పెట్టి వెళ్లానత్తయ్యా..."

"అమ్మాయ్ శారదా... ఆ మూడు వస్తువులూ...నా గదిలో, టేబుల్ మీద పెట్టి వున్నాయమ్మా. నేను వాటిని ఇప్పుడే చూశాను.

"చూశావా...ఇక్కడ పెట్టానని నన్ను వూరికే బుకాయిచేస్తున్నావు...

"సర్లేరా...దానికిప్పుడేమంటావు? మతి మరుపన్నది, అందరికీ సహజమే..."

"ఆ...ఆ...నువ్విలాగే ప్రతి విషయాన్నీ నీ కోడల్ని వెనకేసుకొస్తూండు. ఇంకా ఇక్కడే చూస్తూ నిలబడ్డావేంటి? వెళ్లి పట్రా. ఈ లోపు నేను డ్రెస్ ఛేంజ్ చేసుకుంటాను...

* * *

ఆ రోజు ఉదయం శేషుబాబు పేపరు చదువుతూ...భార్య అందించిన కాఫీ కప్పు అందుకుని ఓ గుక్క సిప్ చేశాడు. తక్షణం సింక్ దగ్గరకెళ్లి తుపుక్కున వుమ్మేశాడు. "ఛీఛీ..ఏంటిది? శారదా...ఇలారా...ఆ కాఫీలో చక్కెరకు బదులు సాల్ట్ కలుపుకొచ్చావేంటి?"

"సాల్టా? భలేవారే...అలా ఎందుకు చేస్తాను? దేంట్లో ఏది కలపాలో నాకు తెలీదా?"

"ఇంద...ఇది ఓ గుక్క తాగి చూడు..."భర్త చేతిలో కప్పు అందుకుని ఓ గుక్క నోట్లో పోసుకున్న శారద, ముఖం వికారంగా పెట్టింది. గబుక్కున వెళ్లి సింక్‌లో వుమ్మేసింది.

"నిజమేనండీ...కాఫీలో వుప్పే కలిసింది."

"కలిసింది కాదు...కలిపాను అను ఏంటది శారదా, ఈ మధ్య ఎందుకిలా ప్రవర్తిస్తున్నావు? ఒంట్లో బావుండటం లేదా?"జాలిగా చూస్తూ భార్యనడిగాడు శేషుబాబు.

అంతా అయోమయ్యంగా అనిపించింది శారదకు. "ఏమండీ, నేను బాగానే వున్నాను. నాకే రోగమూ లేదు. ప్రామిస్ చేసి చెబుతున్నాను. కాఫీలో నేను షుగరే కలిపానండి..."

ఇంతలోకి పూజ ముగించుకుని,

పూజగదిలోంచి అక్కడికొచ్చింది సరస్వతమ్మ...మళ్ళీ ఏంట్రా గొడవ? ఒరే బాబూ ఈ మధ్య నువ్వు మరీ బద్ధకస్తుళ్ళా తయారైనావు. ప్రతిదీ నీ భార్య నీ కాళ్ళ దగ్గరకు తెచ్చి అందించాలంటున్నావు. అది మంచి పద్ధతి కాదు. శారద మాత్రం ఎన్ని పనులని చేస్తుంది పాపం?"

"అమ్మా తల్లీ...నీ కోడల్ని ఇప్పుడు నేనేం అన్లేదుగాని, నువ్వెప్పుడైనా సాల్ట్ కాఫీ తాగుండవు గదూ? ఇదిగో ఈ కప్పులో వుంది టేస్ట్ చెయ్యి..."

"అత్తయ్యా...నిజంగా నేను కాఫీలో షుగర్ కలిపాను...కాని..కాని..."బేలగా అంది శారద.

"పోనీలేమ్మా...వదిలెయ్యి. నువ్వేం బాధపడకు. ఇలాంటి పొరబాట్లు ఎవరికైనా సహజమే. సాల్టు షుగరు డబ్బాలు పక్కపక్కనే వుండుంటాయి. కాఫీలో పంచదార వెయ్యబోయి పొరబాట్న సాల్టు వేసుంటావు. ఐనా ప్రతిదీ బూతద్దంలోంచి చూడ్డం మీ ఆయనకలవాటైపోయింది. అమ్మా శారదా..ఈ కప్పు పట్టుకుపోయి, నాకు అబ్బాయికి చెరో కప్పు కాఫీ కలిపి తీసుకురామ్మా..."అత్తగారి మాటల్తో వంటగదిలోకి నడిచింది శారద.

✻ ✻ ✻

ఆ రోజు ఆఫీసు నుంచి వస్తూనే విసురుగా చేతిలోని టిఫిన్ బాక్సు విసిరికొట్టాడు శేషుబాబు. ఆ శబ్దానికి శారద, సరస్వతమ్మ...కంగారుగా హాల్లోకొచ్చారు. "అమ్మా...దయచేసి రేపట్నుండి వంటగదిలో సంగతి నువ్వు చూసుకుంటావా?"అర్థంగానట్లు చూశారు అత్తాకోడళ్ళు.

"ఇదిగో ఈ బాక్సులో టిఫిన్ టేస్ట్ చేసి చూడు నీకే తెలుస్తుంది. బాక్స్‌లో వున్న వుప్మా అంతా కారం పుట్ట. ఓ స్పూను వుప్మా నోట్లో పెట్టుకున్న మరుక్షణం...కళ్ళల్లోంచి, ముక్కులోంచి నీళ్ళొచ్చేసి, నషాళం అంటేసింది. మంటకి ఆగలేక అప్పటికప్పుడు బైటకెళ్ళి కూల్ డ్రింక్ తాగొస్తేగాని, నా నోరు నా స్వాధీనంలోకి రాలేదు. ఏంటమ్మా ఇది? దీనికేమయ్యిందంటావు? అన్నీ ఇలాంటి అవకతవకల పన్లు చేస్తుంది?"

కళ్ళంట నీళ్ళొకటే తరువాయి శారదకు. నిస్సహాయంగా చూస్తుండి పోయింది. "ఉదయం మేం తిన్నప్పుడు బాగానే వుంది గదరా...?"

"ఐతే నేను తినే దాన్లోనే ఇలా కలుపుతుందన్నమాట...నిన్న కాఫీలో వుప్పు కలిపింది. ఈ రోజు కారం కలిపింది. రేపు భోజనంలో విషం కలుపుతుంది..."ఆవేశంగా అన్నాడు శేషుబాబు.

"నోరు ముయ్యరా...నోటికొచ్చినట్లు వాగకు. ఏ ఆడదీ భర్త విషయంలో ఇలా ప్రవర్తించదు. పొరబాటు చెయ్యడం మానవ సహజం. మరెప్పుడూ ఇలా మాట్లాడకు."

శారద వచ్చే దుఃఖాన్ని పళ్ల బిగువున ఆపుకుంటూ, వడివడిగా తన గదిలోకెళ్ళిపోయింది. "చూడు నీ మాటల మూలంగా శారద ఎంత నొచ్చుకుందో...ఏదన్నా మాట్లాడే ముందు, వెనకా ముందూ ఆలోచించుకోవద్దూ?"

"ఇది మరీ బావుందమ్మా...నాకేవన్నా నా భార్య అంటే పగ వుందనుకున్నావా? ఐనా నేనేమన్నా లేనివి ఆపాదిస్తున్నానా తన మీద? అన్నిటికీ నన్నంటావేంటి? తను చేసే పన్లను నువ్వూ చూస్తూనే వున్నావుగా? నా సహనానికీ, కొన్ని పరిధులుంటాయమ్మా. ఎన్నని భరించను?"

"బాబూ...కాస్త సహనంగా వుండరా. శారద మంచి పిల్ల. మనమంటే ప్రాణం పెడుతుంది. తనకొకటే దిగులు పిల్లలులేరన్న బెంగతో కృంగిపోతోంది"కొడుక్కి నచ్చచెబుతూనే, కోడలి దగ్గరకెళ్ళింది సరస్వతమ్మ.

మంచం మీద అడ్డంగా పడుకుని బాధ పడుతున్న కోడల్ని అనునయిస్తూ వీపు మీద చెయ్యి వేసింది. "అమ్మా శారదా...నువ్వు అబ్బాయి మాటలు పట్టించుకోకు. మగాళ్ళు బైట పనుల ఒత్తిళ్ళ వల్ల...ఆ విసుగుదల...ఇంటికొచ్చి ప్రదర్శిస్తుంటారు. దాన్ని మనం కాస్త సర్దుబాటు చేసుకుని, తేలిగ్గా తీసుకుంటుంటే, సమస్యలుండవు...లే...లేచి...అబ్బాయి హాల్లో కూర్చున్నాడు. వాడికి కాస్త కాఫీ కలిపి ఇవ్వమ్మా. ముఖ్యంగా నీకు మరో మాట చెప్తాను. శ్రద్ధగా విను...మీ పెళ్లయ్యి పదేళ్ళైంది...పిల్లలు కలగలేదని చాలా బాధ పడుతున్నావని అబ్బాయి చెప్పాడు. అబ్బాయిలో లోపం లేదు. నీలోనే ప్రాబ్లం వుందని...మన ఫ్యామిలీ డాక్టర్ చెప్పారు. దానికి మందులు వాడుతున్నావు. మీకేం వయసు మీరిపోలేదు. ఇప్పుడు గాకుంటే ,మరి కొంతకాలానికైనా పిల్లలు కలక్క మానవు. ఎవరేం అనుకోనీ...నువ్వు పట్టించుకోకు. నేను గాని, నీ భర్తగాని, ఏనాడైనా...పిల్లలు లేరన్న నెపంతో...నిన్నేమైనా అన్నామా? ఐనా మాకు లేని బాధ నీకెందుకమ్మా? ప్రతి స్త్రీ తల్లి కావాలని కోరుకోవడంలో తప్పేం లేదు. కాని, అదే ధ్యాసగా వుంటూ, మనసు చెడగొట్టుకుని, మతి మాలిన పన్లు చేస్తే ఎలాగమ్మా? పోనీ నాకు తెలీకుండా అబ్బాయిగాని, నిన్నేమైనా సాధిస్తున్నాడా? చెప్పమ్మా...ఇప్పుడే వెళ్ళి వాడ్ని నాలుగు చీవాట్లేసి వస్తాను..."

చప్పున లేచి అత్తగారి రెండు చేతులూ పట్టుకుంది శారద. "అయ్యో ఆయన్నేం అనకండత్తయ్యా. ఆయన దేవుళ్ళాంటి మనిషి. మీరు నాకు కన్నతల్లి కంటే ఎక్కువ. నా అదృష్టం కొద్దీ మీ ఇంటి కోడల్నయ్యే భాగ్యం నాకు కలిగింది. నన్ను మీ కూతురి కంటే ఎక్కువగా చూసుకుంటున్నారు. పిల్లలు లేరన్న బాధే నన్ను కృంగదీస్తుంది. అత్తయ్యా...మీకు అబ్బాయి ఒక్కరే. ఆయన్తోటే మన వంశం ఆగిపోకూడదు గదా...అదీ నా తాపత్రయం అంతా. ఆ ధ్యాసలో వుండి అన్నీ పిచ్చి పన్లు చేస్తూ మిమ్మల్ని బాధ పెట్టేస్తున్నాను. నన్ను క్షమించండత్తయ్యా. ఇప్పుడే వెళ్ళి ఏదన్నా టిఫిన్ చేసి అబ్బాయికి పెడతాను. ఎప్పుడో ఉదయమనగా భోంచేసి వెళ్ళినాయన పాపం..."అక్కడ్నుంచి లేచి గబగబా వంట గదిలోకి నడిచింది శారద.

✻ ✻ ✻

"ఏవండీ...ఏవండీ..."భర్తను కుదిపేస్తూ లేపింది శారద. వులిక్కి పడి లేచి కూర్చున్నాడు శేషుబాబు. "ఏంటీ...ఏమైంది శారదా? ఎందుకిలా గాభరాగా వున్నావు? టైమెంతైంది?" పక్కనే వున్న లైట్ స్విచ్ ఆన్ చేశాడు. గోడ గడియారం రాత్రి ఒంటిగంట చూపిస్తుంది. శారద ఒళ్లంతా చెమటతో తడిసిపోయింది.

## పాయసం పద్యాలు

### ఫ్రిజ్!

ఎండాకాలం
ఆర్తితీర్చే ఆతిథ్యం!
అదో ఇంద్రజాలం
చల్లని 'డ్రింక్' సర్వింగ్ నిత్యం!!

### ఏకో నారాయణ!

వివిధ రూపాలతో పూజలందుకుంటున్నా
ఒక్కటే దేవుడి బొమ్మ!
ఎందరో 'తానై' మనల్ని పెంచినా
ఒక్కటే మన అమ్మ!!

### ఫ్రూట్ జ్యూస్ టెల్గు!

తెలుగు 'లెస్స'
దేశభాషలందు
పండ్ల రసాల్లా
భలే 'పసందు'!

### హార్ట్ ఆఫ్ పాయింట్!

కవి హృదయం సున్నితం
సంఘటనలకు స్పందితం
సమాజం, ప్రజలకై కవిత్వం
అణువణువూ అంకితం!

- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

భార్య వైపు అయోమయంగా చూశాడు శేషుబాబు "అరె ఏంటిది. పైన ఫ్యాన్ ఫుల్ స్పీడ్‌లో తిరుగుతుంది. నీ ఒళ్లంతా ఈ చెమట్లేమిటి? శారదా ఏమైంది నీకు?"

"ఏమండీ! నాకు చాలా భయంగా వుంది. చెవుల్లో ఒకటే రొద. గుండెల్లో దడ. ఎవరో కిటికీ దగ్గర నవ్వుతున్నట్లు...ఏడుస్తున్నట్లు వినిపిస్తుంది. కళ్ళు తెరిచి చూస్తే కిటికీ బైట తెల్ల బట్టలు వేసుకుని, జుత్తు విరబోసుకున్న మనిషి కనిపించింది.ఇప్పుడు చూస్తే అక్కడెవ్వరూ లేరు."

"చాల్లే ఆపింక. అర్ధరాత్రి అంకమ్మ శివాలన్నట్లు...ఏంటీ పిచ్చి మాటలు...చేష్టలూ? నువ్వు మేలుకుంది గాక...నన్ను లేపి నా నిద్ర కూడా చెడగొట్టావా? ఏంటిది శారదా...చదువుకున్న దానికి కూడాను...ఏంటీ నీ మూర్ఖత్వం? కిటికీ దగ్గర నవ్వు ఏడుపు వినిపించడం ఏంటి? తెల్ల బట్టలేసుకుని జుత్తు విరబోసుకున్న మనిషి కనిపించడం ఏంటి? నీకు ఏదో అయ్యింది. రేపు తప్పక నిన్ను ఆసుపత్రికి తీసుకుపోవాల్సిందే. శారదా...ప్లీజ్...నా నిద్ర చెడగొట్టకు. ఇంక నువ్వు కూడా పిచ్చి పిచ్చి ఆలోచనల్లు మానేసి, కళ్ళు మూసుకుని పడుకో..."ఆవలిస్తూ పడుకుండిపోయాడు శేషుబాబు.

* * *

"అమ్మా...శారదను డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళి చూపించాలమ్మా. రాత్రి ఒంటి గంటకు నన్ను నిద్రలేపి...కిటికీ దగ్గర ఎవరో తెల్ల బట్టలువేసుకుని, జుత్తు విరబోసుకుని నిలబడ్డారని...నవ్వు, ఏడుపు వినిపిస్తోందని ఏవేవో చెబుతోంది. ఏంటమ్మా ఇది? శారదకేమైందంటావు? అలా వదిలేస్తే తనేమైపోతుందోననిపిస్తుంది. సాయంత్రం పెందలాడే వచ్చేసి ఆసుపత్రికి తీసుకెళ్తాను..."

సరస్వతమ్మ గారు దిగాలు పడిపోయింది..."ఒరే బాబూ ఇదేమిట్రా? మనింటినేదో పట్టి పీడిస్తున్నట్లుంది. లేకపోతే నిక్షేపంగా వుండే కోడలు ఇలా మారిపోవడం ఏమిటి?"

"నువ్వు బాధ పడకమ్మా. సాయంత్రం వచ్చి ఆసుపత్రికి తీసుకెళ్తా."

"ఏం డాక్టరు దగ్గరకు తీసుకెళ్తావురా?"

"ఇంకే డాక్టరు...మన ఫ్యామిలీ డాక్టరు...ప్రహ్లాదగారి దగ్గరకు తీసుకెళ్తాను."

"అది కాదురా బాబూ...మన శారద గురించి విన్న పక్కింటి బామ్మగారు ఓ మంచి సలహా ఇచ్చారు. బొంబాయిలో వున్న ఆవిడ మనవడి భార్య ఇలాగే ప్రవర్తించేదట. మామూలు డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళి చాలా కాలం వైద్యం చేయించారట. అంతకంతకు ఆ వ్యాధి



**లవ్ మ్యారేజ్**

*ఈ రోజుల్లో ఎరేంజ్‌డ్ మ్యారేజెస్ సక్సెస్ అవుతాయని నేను అనుకోవడం లేదు అంటోంది ప్రీతీ జింగానియా. ఎవరినైనా ప్రేమిస్తున్నావా? అంటే అదేం లేదు. నాకు నచ్చిన వ్యక్తి కోసం ఎదురుచూస్తున్నాను, ప్రేమించి పెళ్ళి చేసుకోవడంలో ఉన్న థ్రిల్లే వేరు అని చెబుతోంది.*

ముదిరిపోయిందే తప్ప ఆగలేదంట. ఎవరో చెప్పగా...అప్పుడు ఆ అమ్మాయిని మెంటలాస్పత్రికి తీసుకుపోయారంట. అక్కడి మందులు వాడాక ఆ పిల్ల మామూలు మనిషైందట. కాబట్టి మన శారదకు కూడా కాలయాపన చెయ్యకుండా సాయంత్రమే, మెంటలాస్పత్రికి తీసుకుపోదాం. సరేనా?"

"అలాగేమ్మా...మెంటలాస్పత్రికంటే శారద మనల్ని అపార్థం చేసుకుంటుందేవో..."

"నీకెందుకు బాబూ...అవన్నీ నేను చూసుకుంటా గదా. కోడలి మనసు నొప్పించకుండా, ఒప్పించే బాధ్యత నాది...నీకు ఆఫీసుకు టైమైనట్లుంది...నువ్వు బయల్దేరు."

"అలాగేమ్మా...ఇంక నేను వెళ్తాను."

* * *

ఆ సాయంత్రం సరస్వతమ్మ కోడల్ని పిల్చి చెప్పింది- "అమ్మా శారదా! నువ్వు మొహం కడుక్కుని తయారవ్వమ్మా. మనం ఆసుపత్రికెళ్లాలి."

"ఆస్పత్రికా? ఇప్పుడు మనింట్లో ఎవరికి సుస్తీగా వుందత్తయ్యా?...అందరం బాగానే వున్నాంగా?"

"నేను ఒకసారి చూపించుకోవాలనుకుంటున్నానమ్మా. నాకు రెండు రోజులుగా ఒంట్లో ఒకటే దడ, నీరసం."

"అయ్యో!...మరి నిన్ననే డాక్టరు దగ్గరకెళ్ళి వుండేవాళ్ళం గదా అత్తయ్యా! ఇదిగో పది నిమిషాల్లో రెడీ అయ్యి వచ్చేస్తాను. మరి మీ అబ్బాయి వస్తారేమో, ఇంటి తాళాలు పక్కింట్లో ఇచ్చి వెళ్దామా?"

"అక్కర్లేదమ్మా...అబ్బాయి ఆఫీసుకెళ్ళేటప్పుడే చెప్పాను. ఆఫీసు నుంచి తను ఆస్పత్రి కొచ్చేస్తానన్నాడు. మనల్ని అక్కడికొచ్చెయ్యమన్నాడు."

అత్తాకోడళ్ళిద్దరూ ఆటో మాట్లాడుకుని ఆస్పత్రికి బయల్దేరారు. "అన్నట్లు నీకు చెప్పటం మరిచానమ్మా...అబ్బాయి ఫ్రెండు భార్య మెంటలాస్పత్రిలో వుందట. ఆ అమ్మాయిని చూసి, అట్నుంచటు మన ఫ్యామిలీ డాక్టరు వద్దకు తీసుకెళ్ళి నన్ను చూపిస్తానన్నాడు అబ్బాయి."

"మెంటలాస్పత్రా? అక్కడెవరున్నారు? ఆ విషయం నాకేం చెప్పలేదాయన?..."

"మర్చిపోయుంటాడు. ఐనా చూడబోతూ ఎవరు? ఏంటి అన్న ఆలోచనెందుకు? నువ్వే స్వయంగా చూస్తావు గదా?"

వీళ్ళు వెళ్ళేసరికి అక్కడ కాచుకునున్నాడు శేషుబాబు. ఇద్దర్నీ సరాసరి డాక్టరు దగ్గరకు తీసుకెళ్లాడతను. "డాక్టర్ ఈవిడ మా అమ్మ. ఈమె నా భార్య. ఉదయం మీకంతా వివరంగా చెప్పాను గదా! ఇక నా భార్య బాధ్యత మీదే డాక్టర్!"

వింటున్న శారదకు అంతా అయోమయంగా తోచింది. డాక్టరు, ఆమెను నానా రకాలుగా ప్రశ్నలు వేస్తున్నాడు. ఆఖరికి ఆమెకు కోపం ముంచుకొచ్చి భర్త మీద గయ్యిమని అరిచింది.


"ఏమిటిదంతా? నన్నెందుకీ డాక్టరుకు చూపిస్తున్నారు? ఇక్కడ మీ ఫ్రెండు భార్య ఉంది. చూసి వెళ్దామని చెప్పారత్తయ్య. అసలు...ఏం జరుగుతుందిక్కడ?"

"చూశారా డాక్టర్...ఇదీ వరస. ఇంటి దగ్గర మమ్మల్ని నానా అగచాట్లు పెట్టేస్తుంది. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందని, ఇంత కాలం ఓపిక పట్టాం. ఇక భరించడం మా వల్ల కాదు. పిచ్చి బాగా ముదిరిపోయింది. అన్నీ మతిమాలిన పనులే. ఎన్నని భరించగలం చెప్పండి?"సరస్వతమ్మ తన గోడు వెళ్లబోసుకుంటోంది. శారద నోట మాట రాక, నిలువు గుడ్లేసుకునుండిపోయింది.

"అమ్మా మీ బాధ నాకర్థమయింది. మీ అబ్బాయి నాకు అన్ని విషయాలు చెప్పారు. మీ కోడల్ని తీసుకొచ్చి నాకప్పగించారు. ఇంక మీరు నిశ్చింతగా వుండండి."

"డాక్టర్...ఏంటి మీరు మాట్లాడుతోంది? నాకెలాంటి రోగం లేదు. ఈ తల్లీ కొడుకులు నా మీద కక్ష సాధించడానికే, నన్నిక్కడికి తీసుకొచ్చారు. మీరు డాక్టరు వృత్తి చేస్తున్నారు.

## సందీప్ పాండేకు 'మెగసెసె' అవార్డు



పేదరిక నిర్మూలనకు పాటుపడుతూ భారత్‌లో పేదల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్న ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సంఘసేవకుడు డాక్టర్ సందీప్ పాండేకు ప్రతిష్ఠాత్మకమైన రామన్ మెగసెసె అవార్డు లభించింది. మెగసెసె అవార్డును 'ఆసియా నోబెల్' బహుమతిగా కూడా పరిగణిస్తారు. భారత్‌లో పేద పిల్లలకు, ప్రత్యేకించి దళిత బాలల కోసం విద్య, జీవనభృతికి సంబంధించిన ప్రాజెక్టులను అమలు చేయడానికి సందీప్‌పాండే లక్నోకు సమీపంలో 'ఆశ' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి తద్వారా ఆయన పేదల సేవకు పాటు పడుతున్నారు. ఉన్నత ఉద్యోగం సంపాదించి కూడా, తను చేయదలచుకున్న ప్రజాసేవకు అది అడ్డు తగులుతుందేమోనన్న ఆలోచనతో ఆ ఉద్యోగాన్ని వదులుకున్న గొప్ప మానవతావాది సందీప్ పాండే. ఆయన సేవలను గుర్తించి 29.7.02న తేదీన మనీలాలో మెగసెసె అవార్డును ప్రకటించారు. ఆయనతో పాటు మరో ఐదుగురికి కూడా ఈ అవార్డును ప్రకటించారు. ఫిలిప్పీన్ ప్రధాన న్యాయమూర్తి హిలరియో డేవిడ్‌కు (ప్రభుత్వసేవ), జర్మనీకి చెందిన క్రైస్తవ సన్యాసి రూథ్ పి.ఫాకు (ప్రజాసేవ), మియన్మార్‌కు చెందిన వైద్యుడు సింథియామాంగ్‌కు (సామాజిక నాయకత్వం), నేపాల్‌కు చెందిన భరత్‌కొయిరాలాకు (జర్నలిజం), ఉత్తర కొరియాకు చెందిన బౌద్ధ సన్యాసి సుఖోచొయ్‌కు (శాంతి) కూడా ఈ అవార్డు లభించింది.

---

మీలాంటి వాళ్ళే మీరు చెప్పగలరు. కావాలంటే నన్ను అన్ని రకాలుగానూ పరీక్ష చెయ్యండి" ఉక్రోషంగానూ, ఆవేశంగానూ అంది శారద.

"గుడ్...నువ్విలాగ, కోపరేట్ చేస్తే బావుంటుందమ్మా. నువ్వన్నట్లే నీకు అన్ని టెస్టులూ జరిపిస్తాను. నీలో ఎలాంటి లోపం లేదనుకో...నో ప్రాబ్లం. మిష్టర్ శేషూ! ఇక మీరు వెళ్ళొచ్చు."

తనని అక్కడ వదిలేసి వెళ్లిపోతున్న భర్తని, అత్తగార్ని అడ్డగించింది శారద. ఏమండీ! నన్నిక్కడ ఒంటిగా వదిలేసి పోతున్నారేంటి?"

"శారదా...నేను రేపు వచ్చి నిన్ను తీసుకుపోతాను. సరేనా? ఈ రాత్రికి, డాక్టరుగారు నీకు అన్ని టెస్టులు జరిపిస్తారు. అమ్మ షుగర్ పేషెంట్. ఇంటి దగ్గరుంటేనే తనకి సౌకర్యంగా వుంటుంది. లేకుంటే అమ్మను కూడా నీ దగ్గర వదిలి వెళ్లేవాడినే. ఎంత...ఈ ఒక్క రాత్రికే నువ్విక్కడుండేది."

"లేదండీ...నేనొక్కత్తినీ ఒక్క క్షణమైనా ఇక్కడుండలేను. నాతో బాటు మీరైనా వుండండి. ప్లీజ్...నాకు భయంగా వుందండీ..."

శేషుబాబు డాక్టర్ వైపు చూశాడు. "సిస్టర్...గట్టిగా పిలిచాడు డాక్టర్. నర్స్ రాగానే "ఈవిడ్ని తీసుకెళ్ళి...రూం నెంబర్ టెన్‌లో వుంచు. బీ కేర్‌ఫుల్...వూ...క్విక్..."

డాక్టర్ అలా చెప్పగానే శారదను బలవంతంగా లోనికి లాక్కుని పోయింది సిస్టర్.

✳ ✳ ✳

"ఏరా అబ్బాయ్...ఇంకా ఏమిటి ఆలస్యం? పేరయ్యకు కబురెట్టి...మనం అనుకున్న జబల్పూరు జమీందారుగారి సంబంధం సెటిల్ చెయ్యమన్నావా? శుభశ్య శీఘ్రం అంటారు" గదిలో పడుకున్న కొడుకు దగ్గరకొచ్చి అతని పక్కనే కూచుంది సరస్వతమ్మ.

"అమ్మా...ఇప్పుడు మన లైన్ క్లియర్‌గానే వుందనుకో. కాని ఇంకొంచెం ఆగితే, బాగా సేఫ్ వుంటుంది. ఈ నిమిషంలో శారదకు పిచ్చి అని సర్టిఫికేట్ ఇవ్వడానికి రెడీగా వున్నాడు డాక్టర్. ఆ ఒక్క కారణం చాలు నాకు శారద నుంచి విడాకులు తీసుకోడానికి. కాని మరికొంత టైం ఆగితే శారదకు నిజంగానే పిచ్చి పడుతుందన్నాడు డాక్టర్. అవునమ్మా ఆ డాక్టరిచ్చే మందుల్తోనూ...షాక్ ట్రీట్‌మెంట్‌తోను...శారద ఇప్పటికే సగం పిచ్చిగా ప్రవర్తిస్తుందట. పూర్తిగా పిచ్చెక్కిందనుకో...ఇంక మనపట్ల సానుభూతి ప్రదర్శించే వాళ్ళే తప్ప...వేలెత్తి చూపి విమర్శించే వాళ్ళే వుండరు. చూశావామ్మా నీ కొడుకు ఎంత తెలివైన వాడో? ఆ మెంటలాస్పత్రి డాక్టర్ని డబ్బుతో కొట్టి నాకు అనుకూలంగా పని జరిపించుకున్నాను. ఈ కాలంలో...డబ్బుతో...కాని పనే లేదమ్మా. డబ్బున్న వాడిదే రాజ్యం...డబ్బుతో న్యాయాన్ని, ధర్మాన్ని, చట్టాన్ని మనుషుల్ని ఈ ప్రపంచంలో దేన్నైనా సరే కొనెయ్యొచ్చమ్మా...అందుకే ఇంట్లో అంత నాటకమాడి శారద బుర్ర చెడగొట్టి తీసుకెళ్ళి మెంటలాస్పత్రిలో జాయిన్ చేశాం...తిరిగి...లక్షల కట్నం డిమాండ్ చేసే పెళ్ళి కొడుకుల లిస్టులో ఫస్టున నిలబడున్నాను..."ఆనందంగా చెప్పుకుపోతున్నాడు శేషుబాబు.

సరస్వతమ్మ కూడా సంతోషంతో వుబ్బి తబ్బిబ్బై పోతోంది. "అవ్నునానాయనా...నిజంగా నీది పాదరసంలాంటి బుర్రరా...నువ్వు ప్లాను వేసి అది నాకు చెప్పి ఇద్దరం కలిసి బాగా నాటకమాడి...ఎలాగైతేనేం శారదను వదిలించుకున్నాం. పిల్లలు పుట్టకపోవడానికి లోపం నీలో వుందని తెలిసినా, చెయ్యరాని పన్లు చేస్తున్నట్లు. నాటక మాడి. ఎలాగైతేనేం తీసుకెళ్ళి పిచ్చాసుపత్రిలో పడేశాం. ఇంక నువ్వు ఇప్పుడు, లక్షాధికారి ఏకైక కూతురికి అల్లుడవ్వడానికి అర్హత సంపాదించుకున్నట్లే. ఇంక మనం చెయ్యాల్సిన పని ఒక్కటే మిగిలింది. శారదతో, విడాకుల పత్రంలో సంతకం చేయించడమే..."

"ఓస్ అదెంత పని? దాన్తో ఒక్క క్షణంలో సంతకం పెట్టిస్తాడు డాక్టరు. సంతకం పెట్టనని మొరాయిస్తే ...షాక్ మీద షాక్ ట్రీట్‌మెంటిచ్చెయ్యడూ...అమ్మా...కాలింగ్ బెల్ మోగింది...ఎవరో వచ్చినట్లున్నారు. వుండు నే వెళ్ళి చూస్తాను" లేచి వెళ్ళి తలుపు తెరిచాడు శేషుబాబు. ఎదురుగా నిలబడున్న మనిషిని చూసి షాకయ్యాడు.

"మరిది గారూ...బావున్నారా?" వచ్చినావిడ పలకరించింది. ఇంకా నోట మాట రాక అలాగే వుండిపోయాడు శేషుబాబు.

ఇంతలోకి గదిలోంచి వచ్చింది సరస్వతమ్మ. "ఎవర్రా వచ్చింది? గుమ్మంలో నిలబెట్టే మాట్లాడేస్తున్నావా?" అడుగుతూ వచ్చి...గుమ్మం బైట నిలబడున్న ఆమెను చూసి జడుసుకుందావిడ.

"సరిపోయింది...మీరూ అలా వుండిపోయారేంటత్తయ్యా? నేను వాణిని. ఏంటీ..నాలో అంత మార్పొచ్చిందా? నన్ను చూసి మీ తల్లీ కొడుకులిద్దరూ అంత షాకయ్యారేంటి? ఇంతకీ నేను లోపలికి రానా? వద్దా?"

చప్పున తేరుకుని నోరు విప్పింది సరస్వతమ్మ. "అయ్యో ఎంత మాటన్నావు తల్లీ...చాలా కాలానికి చూశాం గదా...అదీగాక నీలో కూడా చాలా మార్పొచ్చింది...రామ్మా ముందు లోపలికి రా..."

లోనికొచ్చి కూర్చొని హాలంతా పరికించి చూస్తూ అడిగింది. "అత్తయ్యా...శారద ఎక్కడ? నా గొంతు విని కూడా ఇంకా బైటకి రాలేదేంటి?"

కంగారుతో నీళ్ళు నములుతున్న కొడుకుని పర్వాలేదన్నట్లు కళ్ళతోనే సముదాయించింది సర్స్వతమ్మ. "శారదా...వుందమ్మా వుంది. నువ్వు కాస్త స్థిమిత పడు. నీక్కొంచెం కాఫీ కలిపి తెస్తానుండమ్మా. ఒరే శేషూ ఈ లోపు నువ్వు...మీ వదినగారి దగ్గర కూర్చుని...అంతా చెప్పరా..."

వాణి దగ్గర కూర్చుని జరిగిందంతా చెప్పాడు శేషుబాబు. వాణి గుండె పగిలినట్లైంది. "మరిది గారూ? ఏంటిది? నిక్షేపంగా వుండే నా చెల్లికి పిచ్చి పట్టిందా? ఇది కలా? నిజమా?"

"ఏం చేస్తాం తల్లీ! ఇదంతా మా ప్రారబ్ధం. ఈ




వాస్తువిజ్ఞానం

# జంట వాకిళ్ళు?

- డా॥ 'వాస్తురత్న' ప్రసాద్‌రెడ్డి

## వాస్తు దోషం లేకుండా మీ ఇళ్ళను నిర్మించుకోండి, ఆరోగ్యంగా - ఆనందంగా జీవించండి

వాస్తు శాస్త్రం ఎంతగానో అభివృద్ధి చెందిన యిలాటి రోజుల్లో కూడా ఇంకా కొందరు ఒక గృహానికి జంట వాకిళ్ళను ఏర్పాటు చేయడం బాధాకరమయిన విషయం. క్రింది పటాన్ని నిశితంగా గమనించగలరు.




పై పటములో మాదిరి ఆ గృహానికి రాజవీధి ఎటువైపు ఉన్నను ఒక గృహాన్ని రెండు భాగాలు చేసినపుడు వాకిళ్ళను ప్రక్క ప్రక్కనే ఏర్పాటు చేయడం వలన 1వ నెం. పోర్షన్ ద్వారం ఉచ్ఛస్థానమై అభివృద్ధిని యిస్తుంది. 2వ నెం. పోర్షన్ ద్వారం నీచస్థానంలో ఏర్పాటు చేయడం వలన ఆ భాగంలోని వారికి అన్ని విషయాల్లోను హాని జరిగితీరుతుంది. కనుక ఒక ఇంటిని ప్లాను చేయబోయేముందే నిర్ణయం తీసుకుని రెండు పోర్షన్‌లుగా అవసరం అని నిర్ధారణ చేసిన పక్షంలో రెండవ పోర్షన్ ద్వారాలను కూడా ఉచ్ఛస్థానమైన ఈశాన్యం మూలలకే ఏర్పాటు చేసి తీరాలి. చాలా చోట్ల మీరు బాగా గమనించి చూడండి, పై పటములో మాదిరి 2వనెం. పోర్షన్‌లో ఏ గృహస్థులు ఎక్కువ కాలం నివాసము వుండలేరు. ఆ పోర్షన్ లాంటివే ఎప్పుడూ అద్దెకు ఇవ్వటానికి రెడీగా వుంటాయి. బుధస్థానం, గురుస్థానం... ఇలా స్థానాలు లెక్కకట్టి ఏర్పాటు చేయడం వలనే ఆ ద్వారం 2వ పోర్షన్‌కి తూర్పు ఆగ్నేయ ద్వారమై నష్టాన్ని కలుగజేయడానికి కారణమవుతున్నది.

*(మిగతా పైవారం)*

వయసులో ఇలాంటి దారుణాలన్నీ చూస్తూ బతకమని...ఆ భగవంతుడు నా నుదుట రాశాడు. శారద నాకు కోడలు కాదమ్మా. కూతురు. ఎంత మంచి పిల్ల? ఎంత మంచి మనసు...బంగారం లాంటి అమ్మాయిని నాకు కోడలుగా ప్రసాదించినందుకు ఆ భగవంతుడ్ని మొక్కని రోజు లేదు. అమ్మా వాణీ...శారదకు ఇంకా పిల్లలు కలగలేదన్న మనో వేదన పట్టుకుందమ్మా. పగలు రాత్రి అదే ఆలోచనల్తో మనసు పాడు చేసేసుకుంది. అప్పటికీ నేను అబ్బాయి ఎన్నో రకాలుగా నచ్చచెబుతూనే వున్నామమ్మా. మన రక్తం పంచుకు పుట్టిన బిడ్డలు కలక్కపోతేనేం. ఏ అనాథ శరణాలయం నుంచో ఓ బిడ్డని తెచ్చుకుని పెంచుకుందాం...దానికింత బాధ పడ్డం ఎందుకూ అనే వాళ్ళం. అంతేగాదమ్మా. నీ చెల్లెలు ఈ మధ్య మరో బాంబు పేల్చిందమ్మా... ఇంట్లో బిడ్డా పాపల్లేకుండా ఎంత కాలమని బతుకుతాం? ఎవరో అమ్మ కన్న బిడ్డని ఎక్కడ్నుంచో తెచ్చుకుంటే వాళ్ళు మన రక్త సంబంధీకులెలాగౌతారు. నాకింక ఎలాగూ సంతన యోగం లేదని ...గనక ఇంక నా బతుకు ఇలా తెల్లారిపోవాల్సిందే...కాని మీ అబ్బాయితోనే మీ వంశం ఆగిపోకూడదు. మీ అబ్బాయికి మరో పెళ్ళి చెయ్యండత్తయ్యా అంటూ సాధింపు మొదలెట్టింది. మాకు వంశాంకురం లేకపోయినా పర్వాలేదు. నువ్వు మాత్రం అలాంటి మాటలు మాట్లాడకమ్మా...మేం తట్టుకోలేం అంటే...మా మాట ఖాతరు చేసేది కాదు. తన భర్తకు మారు మనువు చెయ్యమని తన చేతిలో నా చెయ్యి వేయించుకుని ప్రమాణం చేయించుకుంది. పిచ్చి తల్లి...ఈ కాలంలో పుట్టాల్సింది గాదు.అంత మంచి బుద్ధినిచ్చిన ఆ భగవంతుడు...పిల్లల్లేకుండా చేసి, చిన్న చూపు చూశాడు...పైట కొంగుతో కళ్ళొత్తుకోసాగింది సరస్వతమ్మ.

ఆమెను ఓదార్చడం వాణి వంతైంది. "అత్తయ్యా! మీరు బాధ పడకండి. మీరు శేషుబాబు ఎంత మంచి వారో నాకు తెలియదా? ఏం చేస్తాం. మీలాంటి దేవతల, మధ్య బతకడానికి నా చెల్లికి ప్రాప్తం లేకుండా పోయింది. అంతా మన దురదృష్టం. మీ అబ్బాయిది ఇంకా చిన్న వయస్సు. శారదకు పిల్లలు కలక్కపోవడం అనే లోపమొక్కటే గాకుండా మతి స్థిమితం కూడా తప్పింది. అది ఎప్పటికి బాగవుతుందో, ఆ భగవంతుడికే తెలియాలి. ఈ పరిస్థితుల్లో మీరు మీ అబ్బాయికి మళ్ళీ పెళ్ళి చెయ్యడమే సమంజసంగా వుంటుంది. మరిది గారూ మీరు నా కూడా వచ్చి శారదను డిశ్చార్జ్ చేయిస్తే దాన్ని నా కూడా తీసుకుపోతాను. ఎంత కాలమని డబ్బు ఖర్చుపెట్టి దాన్ని ఆస్పత్రిలో వుంచుతాం? అత్తయ్యా...మీరేవంటారు?"

"నేనేమంటాను తల్లీ...! ఇంటి దగ్గరుంచుకుని జాగ్రత్తగా చూసుకునే ఓపిక లేకే...శారదను ఆస్పత్రిలో చేర్చాం. ఇప్పుడు నువ్వు తీసుకెళ్తానంటున్నావు...సంతోషం. ఇప్పుడు మాకెంతో మనశ్శాంతి లభించినట్లుందమ్మా..."కాగల కార్యం గంధర్వులే తీర్చినంత ఆనందంగా వుంది సరస్వతమ్మకు.

"మరిది గారూ...మీరు నా కూడా వచ్చి శారదను డిశ్చార్జి చేయించే ఏర్పాటు చేయాలి. అలాగే మీరు శ్రమ అనుకోకుండా...శారదను వూరికి తీసుకెళ్ళేటప్పుడు నాకు సాయంగా మీరూ రావాలి. ఎందుకంటే...దార్లో శారద ఏవన్నా గొడవ పెట్టినా...నేనొక్కత్తినే మేనేజ్ చేయలేను. ఏమంటారు?"

"షూర్...నేను తప్పకుండా మీకు సాయంగా వస్తాను..."శారద సమస్య అంత త్వరగా ఓ కొలిక్కి వచ్చినందుకు మనులోనే తెగ ఆనంద పడిపోతున్నారు ఆ తల్లీ కొడుకులు.

* * *

వాణి, శేషుబాబు...శారదను తీసుకుని...వూరికి చేరుకున్నారు. ఇంటికి చేరే సరికి అక్కడి ఏర్పాట్లు చూసి విస్తుబోయాడు శేషు. "వదినగారూ ఏమిటిదంతా? ఈ పూజా సామాగ్రి, ఏ వేప మండలు...ఈ మనుషులు...ఎందుకివన్నీ..."

"చెప్తా...చెప్తా...వాళ్ళంతా నా వాళ్ళు...ఇంక ఈ పూజా సామాగ్రి, ఈ వేప మండలు...ఇవన్నీ నీ కోసమే."

ఇప్పుడు మరింత ఖంగుతిన్నాడు శేషు. "నా కోసమా? నాకేం అర్థంగావడం లేదే. నా కోసం ఇవన్నీ ఎందుకు?"

"ఎందుకేంటీ...నీకు పట్టిన భూతప్రేత పిశాచాల్ని వదిలించడానికి..."

అప్పటికప్పుడు కోపం ముంచుకొచ్చేసింది శేషుబాబుకి. "వాట్ నాన్‌సెన్స్ యు ఆర్ టాకింగ్? మీ చెల్లిలాగా మీకూ పిచ్చి పట్టిందా?"

"లేదు...మరిదిగారూ...నాకెలాంటి పిచ్చీ లేదు. మా చెల్లికి మాత్రం పిచ్చి పట్టింది. అయాం సారీ.

*(51వ పేజీ చూడండి)*

పిచ్చెక్కించారు. దానికి పట్టిన పిచ్చి వదిలించడానికి దాన్ని తీసుకెళ్ళి పిచ్చాసుపత్రిలో పడేశారు. మరి నీకు పట్టిన డబ్బు పిశాచాన్ని వదిలించడానికి...ఎలాంటి ఆస్పత్రులూ లేవుగదా...నీ జబ్బుకు మందు నేను కనిపెట్టి ఆ ఏర్పాట్లు ఇక్కడ చేశాను. అడిగో అతనే నీ జబ్బు పోగొట్టగల కరెక్టైన డాక్టరు...కాదు కాదు...మాంత్రికుడు. అరె...ఇంకా చూస్తారేంది భాయీ...మీ పని మీరు కానివ్వండి''చెల్లెల్ని తీసుకుని ఆమెతో లోపలికెళ్ళిపోయింది వాణి.

ఆమె మాట కోసమే కాచుకున్న అక్కడున్న నలుగురు కుర్రాళ్ళూ...తక్షణమే రంగంలోకి దిగిపోయారు. వీధి తలుపులు మూసి, తాళం బిగించేశారు. శేషుకి ఒంటి మీద డ్రాయరు తప్ప అన్నీ బలవంతంగా లాగేశారు. అతన్ని ఈడ్చుకొచ్చి హాలు మధ్యన కుదేశారు. మాంత్రికుడని పరిచయం చేసినతను...పసుపు, కుంకుమ, వేప మండలు, నిప్పుల కుంపటి, సాంబ్రాణి, గుగ్గిలం...ఎండుమిర్చి...సిద్ధంగా పెట్టుకున్నాడు. శేషు జుత్తు ఒడిసి పట్టుకుని అతని ఒళ్ళంతా పసుపు, కుంకుమ జల్లుతూ...వేప మండల్లో అదే పనిగా బాదుడు మొదలెట్టాడు. ఏం జరుగుతుందో కూడా ఊహించుకోలేని ఆ శేషు..వేప మండల దెబ్బలు...తన ఒంటి మీద కొరడా దెబ్బల్లా పడుతుంటే...ఠారెత్తిపోయాడు. అతని పట్టు నుంచి వదిలించుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు. కాని జమాజెట్టీలాంటి వస్తాదులా వున్న అతని ముందు శేషు ఎందుకూ పనికి రావడం లేదు. ఇంతలో మరొకడు కుంపటి శేషుబాబు ముందుకు నెట్టాడు. నివురు గప్పివున్న నిప్పుల్ని ఎర్రగా రాజేసి దాన్లో సాంబ్రాణి గుగ్గిలం చల్లి...శేషు మొహాన్ని దాన్ని దగ్గర్లోకి వుంచారు. ఓ పక్క ఆ పొగ వూపిరిడనివ్వకుండా చేస్తుంటే...మరో పక్క వేప మండల దెబ్బలు శరీరాన్ని రక్త సిక్తం చేసుస్తున్నాయి.

"బాబోయ్...ఆపండి...నన్ను కొట్టకండి...నేను చచ్చిపోతాను...''శేషుబాబు బాధతో అరుస్తున్నాడు.

ఇంతలో రెండు ఎండు మిర్చి తీసి...కుంపట్లో వేశారు. అంతే...కళ్ళంట...ముక్కంట అదే పనిగా నీళ్ళు కారిపోతున్నాయి. దగ్గుతో వూపిరాడకుండా వుక్కిరిబిక్కిరైపోతున్నాడు. మిగిలిన వాళ్ళు ముక్కులకు మాస్కులు తగిలించుకున్నారు. ఇంక సొమ్మసిల్లి పడిపోయే స్టేజీకొచ్చేశాడు శేషు.

అప్పుడు లోపల్నుండి వాణి వచ్చిందక్కడికి. అక్కడున్నవాళ్ళు ఆ సరంజామా అంతా తీసుకుపోయారు. "ఊ...ఎలా వుంది మరిది

## అనుకున్నదొకటి...

(44వ పేజీ తరువాయి)

గారూ?'' శవంలా పడి వున్న శేషుబాబు దగ్గరకొచ్చి అడిగింది వాణి.

దగ్గుతో వుక్కిరిబిక్కిరైపోతున్నాడతను. "కాస్త రెస్టు తీసుకోండి మరిది గారూ...పది నిమిషాల్లో సెకెండ్ కోటింగ్ ఇప్పిస్తాను...''

అంతే ఆ మాటతో బోరుమన్నాడు శేషు. తక్షణం వాణి కాళ్ళ పట్టేసుకున్నాడు.

"ఏం పాపం...ఇప్పుడు కాళ్ళ బేరానికొచ్చావు? నీ భార్య ఓ మనిషేనన్న మాట మర్చిపోయి...దాన్ని నానా రకాలుగా టార్చర్ పెట్టి...ఇంట్లో నువ్వు నీ అమ్మ నాటకమాడి దానికి పిచ్చి అనే ముద్ర వేసి...మెంటలాస్పత్రి డాక్టరుకు దండిగా డబ్బు ముట్టజెప్పి...రాక్షసుల్లా నా చెల్లిని తీసుకెళ్ళి ఆ నరక కూపంలో వదిలి వస్తావా? పిల్లలు పుట్టకపోవడానిక్కారణం నువ్వైతే...అది నా చెల్లి దోషంగా నిమ్మించి...ఆ రెండు కారణాలు చూపించి...నా చెల్లిని వదిలించుకుని మంచి కట్నంతో వచ్చే మరో అమాయకురాలి మెడలో తాళి కట్టడానికి రెడీ అవుతున్నావా? ఏరా...ఆడదంటే నీ దృష్టిలో మరీ ఇంత చులకనైపోయిందా? నా అదృష్టం బావుండి...నా చెల్లికి ఎవరో సాయపడ్డం వల్ల అది రాసిన వుత్తరం నాకు చేరింది. తక్షణం నేను బైల్దేరి వచ్చి...నాటకీయంగా నిన్నిక్కడకు తీసుకొచ్చాను. నువ్వే తెలివైన వాడివనుకుంటున్నావేమో...ఈ నిమిషంలో నీ మీద పోలీసు కంప్లైంటిచ్చి నిన్ను కటకటాల వెనక్కి గెంటించగలను. కాని నా చెల్లి ఆ మెంటలాస్పత్రిలో ఆ కరెంటు షాక్‌లకి...వాళ్ళు పెట్టే హింసలకి ఎలా బాధ పడిందో...నీకూ తెలిసిరావాలి గదా...అందుకే ఇంత ఏర్పాటు చేశాను. అరె భాయ్...పది నిమిషాలైనట్లుంది.రండి...సెకెండ్ రౌండ్ కోటింగ్ మొదలెట్టండి...''

భోరుమన్నాడు శేషుబాబు. "నన్ను క్షమించండి. నా బుద్ధి గడ్డి తిని శారదను అలా బాధ పెట్టాను. ఇంకెప్పుడూ అలా జరగదు. శారదను ప్రాణంగా చూసుకుంటాను. వదినా దయచేసి నన్ను మన్నించి వదిలెయ్యండి...'' ఆమె కాళ్ళు గట్టిగా పట్టేసుకున్నాడు. ఇద్దరొచ్చి అతన్ని అవతలికీడ్చారు.

"అందితే జుత్తు...అందకుంటే కాళ్ళు...నువ్వు నీ అమ్మా మెత్తని కత్తుల్లా...ఇంక నా చెల్లిలిని నీ దగ్గరకు పంపేంత వెర్రి దాన్ని గాదు నేను. అలాగని మరో అమ్మాయి మెళ్ళో తాళి కట్టాలని చూశావా...సహించేది లేదు. ఇంక ఈ జన్మకి నువ్వు పెళ్ళి...పెళ్ళాం అనే మాట ఎత్తగూడదు. నువ్వు నీ అమ్మ...నా చెల్లిని ఏ విధంగా టార్చర్ చేసిందీ...నా చెల్లి ఎలాంటిదో...ఆమెను నువ్వు ఏ స్థితికి తెచ్చావో అన్నీ...సమస్తం..ఇదిగో ఈ పేపర్ మీద రాసి వుంచాను. ఇదిగో ఇక్కడ నీ సంతకం పెట్టు. ఈ పేపరు చాలు నీ బతుకు అధోగతి పాలవ్వడానికి. నా చెల్లి నీకు విడాకులు ఇవ్వదు. నువ్వు మరెవర్నీ పెళ్ళాడ్డానికి వీల్లేదు. ఎప్పుడైనా వెర్రి వేషాలెయ్యబోయావా...ఈ పేపరు పోలీసుల చేతిలో వుంటుంది. ఊ...ఇక్కడ సంతకం పెట్టు...''శేషుబాబుతో బలవంతంగా సంతకం పెట్టించింది వాణి.

"ఊ...ఇంక ఇప్పుడు సెకెండ్ కోటింగ్ మొదలెట్టండి.ఆపైన వూపిరాడుతుంటే...తీసుకుపోయి బైట వదిలేసి రండి ఈ కుక్కని...''చెప్పేసి విసురుగా లోపలికెళ్ళిపోయింది వాణి. ❋

### సెక్సీ డాన్స్

ఈమధ్య కరిష్మా అభిషేక్ ప్రేమలో పడి అతనే నా సర్వస్వం అంటూ సెక్సీ డాన్స్‌లకు దూరమయింది. కానీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి విలాస్‌రావ్ దేశ్‌ముఖ్ కుమారుడు రితేష్ దేశ్‌ముఖ్ మొట్టమొదటి చిత్రం 'తుమ్‌కో మేరీ కసమ్'లో కరిష్మా మళ్ళీ విజృంభించి సెక్సీ డాన్స్ చేసిందట. కరిష్మా కపూర్‌ను ఇషాగోపికర్‌లాగే 'ఖల్లాస్ గర్ల్' అంటు న్నారు బాలీవుడ్ నిర్మాతలు.

